# ప్రజాస్వామ్యమా! వర్ధిల్లు!!

డాక్టర్ దుగ్గరాజు
శ్రీనివాసరావు



**వరండాలో** ఆడుకుంటున్న నాలుగేళ్ళ చంద్రానికి తమ ఇంటిముందు తెల్లటి అంబాసిడర్ కారు వచ్చి ఆగడం ఆశ్చర్యం కలిగింది.

డ్రైవర్ తలుపుతీయగా హుందాగా కారు దిగిన పోలీసు ఆఫీసర్‌ని చూసేసరికి భయంవేసింది.

ఆ పోలీసు ఆఫీసర్ తమ గుమ్మంవైపే రావటం వణుకు పుట్టించింది. "తాతయ్యా...మనింటికి పోలీసులొస్తున్నారు" అని అరుస్తూ ఇంట్లోకి పరిగెత్తాడు చంద్రం.

పక్కగదిలో పడక కుర్చీలో పడుకుని పేపర్ తిరగేస్తున్న పరంధామయ్యగారు ఆ కేక విని-"ఎవరూ" అంటూ బయట కొచ్చారు.

అప్పటికే వరండాలో కొచ్చిన ఆ పోలీసాఫీసర్-"నమస్కారం,మస్టారూ" అంటూ పలకరించాడు.

పరంధామయ్యగారు ఆ వచ్చిన వ్యక్తిని గుర్తుపట్టలేదు కాని, పలకరింపు అదీ చూసి పాత విద్యార్థి అని నిర్ధారించుకుని కుర్చీ చూపించారు.

"నేను,మస్టారు, శేషగిరిని!" కుర్చీలో కూర్చుంటూ మొదలు పెట్టాడు ఆ ఆఫీసర్. "అరవై తొమ్మిదిలో మీదగ్గర స్కూల్ ఫైనల్ చదువుకున్నాను."

జ్ఞాపకం చేసుకోవటానికి ప్రయత్నం చేస్తున్నారు పరంధామయ్యగారు.

"స్కూల్ ఫైనల్‌కి మదే చివరి బాచండీ" అన్నాడు మరో క్లూ ఇస్తున్నట్టు.

"అవునవును. అరవై తొమ్మిదిలోనే కదూ ఎస్సెల్సీ తీసేసి టెంత్ క్లాసని ప్రవేశపెట్టింది ప్రభుత్వం." జ్ఞాపకాల పుటల్ని తిరగెయ్యటంలోనే ఉన్నారు మస్టారు.

"'ఇదే చివరి బాచ్. ఇప్పుడు తప్పారో...మీకన్నా

చిన్నవాళ్ళతో కలిసి టెంత్ క్లాస్ రాయాలి...అందుచేత ఒళ్ళు దగ్గర పెట్టుకుని చదవండ 'అంటూ మీరు పదేపదే హెచ్చరించేవారండీ."

ఏదో ఒక భయం చూపించి పిల్లలు శ్రద్ధగా చదివేలా చూడటం తన వృత్తిలో భాగం. అది విద్యార్థులకు బాగా జ్ఞాపకముండే అవకాశం ఉంది కాని... అనుకున్నారు పరంధామయ్యగారు.

"ఒకసారి క్లాస్ సెగ్గొట్టి రమణయ్యతో కలిసి కాలవగట్టు కెళ్ళానని చితకబాదారు- గుర్తుందా,మాస్టారూ!"

అది గుర్తుపెట్టుకుని పోలీస్ ఆఫీసర్గా కసి తీర్చుకోవటానికి వచ్చాడా ఏమిటి అనుకుంటూ- "ఆ(...ఏమో...ఆరోజు ఆవేశంలో అలా కొట్టుంటా" అన్నారు మాస్టారు.

"కాదు,మాస్టారూ...ఆరోజు మీ రిచ్చిన శిక్షే నన్నింతవాడిని చేసింది. 'ఆ రమణయ్య ఉత్త జులాయి వెధవ. అయినా,వాడికేం?తాతలు సంపాదించిన ఆస్తి మూలుగుతున్నది. చదువు లేకపోయినా బ్రతకగలడు. మీ నాన్న పౌరోహిత్యం చేస్తూ నిన్ను చదివిస్తున్నాడని గుర్తుంచుకో'అని మీ రా రోజు చేసిన హెచ్చరిక ఇప్పటికీ నా చెవుల్లో మ్రోగుతునే ఉన్నది,మాస్టారు! ఆ హెచ్చరికే నాలో పట్టుదలను పెంచి, ఐ.పి.ఎస్. ఆఫీసంని చేసింది. నే నిప్పు డీ జిల్లాకు పోలీసు సూపరిండెంట్ని,మాస్టారూ!"

పరంధామయ్యగారికి అప్పటికి అంతా గుర్తొచ్చింది.

అప్పుడే కూతురు పంపిన కాఫీ కప్పు శేషగిరికి అందిస్తూ- "మీ బాచ్తో నేను రిటైరైపోయాను,గిరీ! మరు సంవత్సరమే ఇక్కడి కొచ్చి మా అమ్మాయి దగ్గర సెటిల్ అయిపోయాను. నా అల్లుడు ఇక్కడే స్కూటర్స్ ఫాక్టరీలో పని చేస్తున్నాడు."

"ఇక నే వస్తా,మాస్టారు!" అన్నాడు గిరి- పూర్తిచేసిన కాఫీ కప్పు కిందపెడుతూ.

ఆరోజు తన మాట వినబట్టే అంతవా డయ్యాడు శేషగిరి అని గర్వపడుతున్న మాస్టారు-"అదేమిటి,గిరీ! అలా వచ్చి ఇలా వెళతా నంటావ్. ఉండు భోజనం చేసి వెళుదువుగాని" అన్నారు.

"నాకు మీతో మరికొంత సేపు గడపాలనే ఉంది,మాస్టారు! కాని,పక్క ఊరికి రేపు ఓ మినిస్టర్గా రొస్తున్నారు... బలహీనవర్గాల వారికి పట్టాలు పంచటానికి. ఆయన పర్యటనకు బందోబస్తు ఏర్పాట్లు ఎలా జరుగుతున్నాయో చూడటానికి బయలుదేరా. మీ రీ ఊళ్ళో స్థిరపడ్డారని తెలిసి ఇక్కడ ఆగాను. మంత్రిగా రొచ్చేసరికి ఏర్పాట్లన్నీ సరిగా లేకపోతే విసుక్కుంటారు."

"భలేవాడివే...ఓ జిల్లా కంతటికీ ఆఫీసర్వి... నువ్వే అలా మాట్లాడితే ఏలాగయ్యా?"

"నిజమే,మాస్టారు! ఈ ఉద్యోగంలో అధికారం అనే కొరడా చేతిలో ఉంటుంది. జనంమీద ఎలావడితే అలా ఝుళిపించవచ్చు. కాని, మీ ఉద్యోగంతో పోలిస్తే ఇదెంత చెప్పండి!" కుర్చీలోంచి లేచి నెమ్మదిగా గుమ్మంవైపు అడుగులు వేశాడు. సాగనంపటానికి వెంట మాస్టారు కదిలారు. "ఉదాహరణకు మిమ్మల్నే తీసుకోండి. మీ దగ్గర చదువుకున్న పదిహేను సంవత్సరాల తరువాతకూడా మిమ్మల్ని గుర్తుంచుకుని మీ దగ్గరకు వచ్చి నమస్కారం చేశాను. కాని, ఇలాంటి గౌరవం నా దగ్గర పనిచేసే వారినుండి నాకు దక్కుతుందనే నమ్మకం లేదు. ఇన్నాళ్ళు నాకు అడుగడుగుకు




శాల్యూట్లు చేసినవారే నేను రిటైరైపోయాక నామీద పిటీషన్స్ పెట్టటానికి వెనకాడరు. సర్వీసులో ఉన్నంతకాలం రాజకీయ నాయకుల చీవాట్లు భరించాలి."

"తిట్లు తినాల్సిన కర్మేమిటయ్యా- మన ఉద్యోగ ధర్మం మనం నిర్వర్తిస్తుంటే?" అడిగారు మాస్టారు.

"అదంతా మీరు ఉద్యోగం చేసుకునే రోజుల్లో,మాస్టారు!" కారు దగ్గరికి చేరిన గిరి,డిక్కీలోని పండ్ల బుట్టని మాస్టారింట్లో పెట్టమని ఆర్డరిచ్చాడు డ్రైవర్కి.

"ఆరోజుల్లో మీ డ్యూటీనే మీకు దైవం. అందుకే దేవుడితో సహా మీ రెవరికీ భయపడేవారు కాదు. మీ దృష్టి మీ వృత్తిమీద తప్పించి ప్రమోషన్స్మీదుండేది కాదు. మీకు ట్రాన్స్ఫర్ అంటే బెంగలేదు. కాని, ప్రస్తుతం ప్రభుత్వ ఉద్యోగుల—అందునా మలాంటి అధికారుల—ఆలోచనా సరళి వేరు,మాస్టారు! ఉద్యోగంలో చేరిన మరునటి రోజునుండే తరువాత రాబోయే ప్రమోషన్మీదే మా దృష్టి. ట్రాన్స్ఫర్ అంటే భయం. అందువల్ల ఆ ప్రమోషన్ వచ్చేలా, ట్రాన్స్ఫర్ రాకుండా చూసుకోవటమే మాలక్ష్యం. ఆ లక్ష్యసాధనకై మా ఆఫీసర్ల మధ్య పరుగుపందెం. ఆ పందెంలో వెనకపడకుండా ఉండాలన్నా, గెలుపు సాధించాలన్నా రాజకీయ నాయకుల ప్రాపకం కావాలి. ఆ ప్రాపకంకోసం మేం చేసే కక్కుర్తి పనుల్లో నీతి-అవినీతి, న్యాయం, అన్యాయం అనే తేడా మర్చిపోతున్నాం. మాబాధ్యతలు మాకు గుర్తుండటంలేదు. మంత్రుల కరుణా కటాక్షాలకోసం తిరగటంలోనే మా కాలమంతా గడిచిపోతున్నది."

ఇన్నాళ్ళు ఆ నోట, ఈనోట విని, పేపర్లలో చదివి, నమ్మాలో,లేదో తెలియని సందిగ్ధంలో ఉన్న విషయాలను ఆ వ్యవస్థలో ఒక భాగమైన తన ప్రియశిష్యుడి నోటిద్వారా వచ్చినిజాలుగా తెలుసుకునేసరికి తట్టుకోలేకపోయారు మాస్టారు."అయితే నువు కూడా అంతేనా,గిరీ?" బాధగా మూలిగింది మాస్టారి గొంతు.

"నేనే కాదు,మాస్టారు, ప్రస్తుతం ఈ వ్యవస్థలో ప్రతి ఒక్కరి పరిస్థితి ఇలానే ఉంది. మీ తరంవారికి ఇలాంటి పరిస్థితి ఎదురవుతే ఏం చేసేవారో నే నూహించలేను కాని, మా తరం మాత్రం ఎదురీదే ప్రయత్నం చెయ్యటంలేదు. ఈ కుళ్ళు కంపుతో ప్రవహిస్తున్న ఈ ప్రభుత్వ ప్రవాహంలో మౌనంగా కొట్టుకుపోతున్నాం. ఈ ప్రవాహం ఎటు కొట్టుకుపోతున్నది, మమ్మల్ని ఎక్కడికి చేరునుంది... ఇవి ఆలోచించే తీరిక మాకు లేదు."

"అలాగని ఈ వ్యవస్థలో ప్రవాహానికి ఎదురీదే వ్యక్తులు లేరని కాదు, మాస్టారు! ఆ బహుకొద్దిమంది ఎదురీదే ప్రయత్నంలో ఉక్కిరి బిక్కిరై అట్టడుగున పడిపోతున్నారు."

పండ్లబుట్ట లోపలపెట్టి వచ్చిన డ్రైవర్ కారు డోరు తీసి భయంగా నిలుచుంటే, వెనక సీటులో కూర్చున్నాడు పోలీస్ సూపరింటెండెంట్ శేషగిరి.

కారు బయలుదేరుతుండగా,"మరొక్క విషయం చెప్పటం మరిచిపోయాను, మాస్టారూ! మీ రా రోజు ఏ జులాయి వెధవతో తిరిగినందుకు నన్ను కొట్టారో వాడే ఇప్పు డొస్తున్న మినిస్టర్. అతడి రక్షకుడిగానే నేను పనిచేస్తున్నది." గిరి మాటలు పూర్తి కాకుండానే వెళ్ళిపోయింది ఆ ప్రభుత్వ వాహనం.

ఆ కారు వేగానికి లేచిన దుమ్ము పరంధామయ్యగారి కళ్ళముందు మేఘంలా అలుముకుంది.

చదువు ఒంటబట్టక, జులాయి వెధవలా తిరిగి అరడజను హత్యలకు కారకుడైన రమణయ్య ప్రజలను పరిపాలించే మంత్రా!

సుమారు ఇరవై ఏళ్ళు విజ్ఞానం అర్జించటమే తపస్సుగా చదివి, ప్రత్యేక తర్ఫీదుపొంది ప్రజల శ్రేయస్సుకోనం ప్రభుత్వోద్యోగం చెయ్యమని పంపబడిన గిరిలాంటి ఆఫీసర్లు ఆ మంత్రినుంచి ఆర్డర్లందుకోవటమా!!!

ఇదేనా ప్రజాస్వామ్యపు విశిష్ఠత!

ఈ ప్రజాస్వామ్యమేనా...మన దేశంలో సుస్థిరంగా పాతుకుపోయినందుకు మనమంతా గర్విస్తున్నాం?

కళాశాలల్లోనే కుల, మత రాజకీయాలు ఆరంభించి, తమ కులం, తమ మతం ఓటర్ల సంఖ్య ఎక్కువగా ఉన్న నియోజకవర్గాలనుంచి ఎన్నికై, మంత్రులుగా తమ కులంవారికి,తమ సన్నిహితులకు పదవులు కట్టబెడుతూ, వేదికల మీదనుంచి మాత్రం కుల నిర్మూలనకోనం పాటుపడాలని చెప్పే ఈ బడా నాయకుల మాటలకు వెర్రి ప్రజలు తల లూపుతున్నారా!

రాజకీయవాదుల మోసాలను గ్రహించలేని నిరక్షరాస్యులైన అమాయక ప్రజలను క్షమించవచ్చు. కాని,మేధావుల మని చెప్పుకునే విద్యావంతుల విచక్షణా జ్ఞానం ఎటుపోయింది!!

ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా తీసుకుని అందలం ఎక్కి కులుకుతున్న ప్రజా ప్రతినిధులకు బుద్ధి చెప్పాల్సిందిపోయి, గిరిలాంటి అధికారులు రాజకీయ నాయకులతో చేరి ప్రజలను దోచుకుంటున్నారా!!

ఆలోచించినకొద్ది పరంధామయ్యగారి రక్తం ఉడికిపోతున్నది.

పాతతరం ప్రతినిధిగా ఈ వ్యవస్థ మార్పుకు తానేం చెయ్యగలనా అని ఆలోచిస్తూ ఇంటి వరండాచేరిని పరంధామయ్యగారు కళ్ళు తిరిగి కూలబడ్డారు.

ఆ నీరసంలో కూడా పరంధామయ్యగారి పెదాలు అస్పష్టంగా ఏదో చెపుతున్నాయి.

ఆ వడలిన ముఖంలో ఈ తరాన్ని మేల్కొలపాలనే తవన మాత్రం స్పష్టంగా కనిపిస్తోంది.

×